# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
28 జూలై 2024

## తెలంగాణ ప్రాంతీయం




# బాబోయ్.. భౌ.. భౌ..

### కుక్కల దాడిలో పోతున్న పసి ప్రాణాలు

### శునకాల దాడితో ప్రజల శోకాలు

### ఊరూరా ఇదే సమస్య

**కేసముద్రం, జూలై 27, (నినాదం న్యూస్)**

కేసముద్రము మండల కేంద్రంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా, పిల్లలను, పెద్దలను, ద్విచక్ర వాహనంపై వెళ్ళే వారిని తరుముతూ కుక్కలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. కేసముద్రం ప్రతి వీధిలో సుమారు 8 నుండి 10 కుక్కలు సమూహముగా వుంటున్నాయి. వీధుల్లో వెళ్లే వారిపై దాడులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంటుంది. గ్రామాలు,పట్టణాల్లో కుక్కల బెడద పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కకాటు గురైతే తప్పనిసరి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఈ వ్యాక్సిన్లు అందుబాటు లోనే ఉంటున్నాయి. అయితే కుక్కల దాడిలో గాయపడిన వారు ఐదు వ్యాక్సిన్లు వేయించుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటుకు ఆసుపత్రులకు వెళ్తే వైద్యానికి ఖర్చు తడిసి మోపెడవుతుంది. పేదలకు ఇది భారంగా మారుతుంది.

**కుక్కల దాడుల్లో పోతున్న ప్రాణాలు**

'కుక్క'విశ్వాసానికి మారుపేరు. కానీ ఇప్పుడు ఆ కుక్కలే ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న కుక్కల దాడులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏటా వేల సంఖ్యలో జనం కుక్కల దాడుల్లో గాయపడుతున్నారు. మృతుల సంఖ్య కూడా ఏటేటా పెరుగుతుంది.

ఈ మధ్య కాలంలో హైదరాబాద్ జవహర్ నగర్ ఆదర్శనగర్ కాలనీలో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన రెండేళ్ల బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో కుక్కలు స్వైర విహారం చేసి 22 మందిని గాయపరిచాయి. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. సంగారెడ్డి జిల్లా



# వరి నాట్లకు కూలీల కొరత

- ఆందోళన చెందుతున్న రైతన్నలు
- అడ్వాన్స్ చెల్లించిన తప్పని నిరీక్షణ
- పనుల్లో జాప్యం.. ఖర్చు అధికం
- వలస కూలీలతో నాట్లు

**మునగాల,జులై 27 (నినాదం న్యూస్):**

మునగాల మండల పరిధిలో ప్రస్తుత వానాకాలం సీజన్లో వరి నాట్లు ఊపందుకోగా రైతన్నలను కూలీల కొరత వేధిస్తుంది. అడపా దడపా వర్షాలు కురుస్తుండటంతో వరి విస్తీర్ణం పెరగనుంది. రైతులు ఇతర పంటలకు బదులు వరి సాగు వైపే ఆసక్తి కనబరుస్తున్నారు. మునగాల మండలంలో బోర్లు, బావుల కింద వరి సాగుకు పనులు ప్రారంభించారు. అందరూ ఒకేసారి వరి నాట్లు ప్రారంభించడం తో కూలీల కొరత ఏర్పడింది. దీంతో రైతులు కూలీల కోసం అడ్వాన్స్ చెల్లించి వారం నుంచి పది రోజులపాటు వేచి చూడాల్సి వస్తోంది.

**పెరిగిన కూలీ రేట్లు**

గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం కూలి రేట్లు పెరిగాయి. దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం అధికమౌతుంది. ఎకరం నాటు వేయడానికి 10 నుంచి 12 మంది మహిళా కూలీలు అవసరం కాగా, రైతులు ఒక్కొక్కరికి 500 కూలీ డబ్బులు చెల్లిస్తూ నాట్లు వేయించుకుంటున్నారు. అదేవిధంగా మగ మనుషులు నారువేయడానికి 700, వరాలు తీయడానికి 700 వరకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉన్న కూలీల సంఖ్య తక్కువగా ఉంటూ సమీప మండలంలో ఉన్న కూలీలపై ఆధార పడవలసి వస్తుంది.

-మిగతా 2లో

## బోనాల పండుగకు ఆలయాలు ముస్తాబు

**అల్వాల్, జూలై 27 (నినాదం న్యూస్)**

తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబించే బోనాలు ఘనంగా నిర్వహించుకునేందుకు ఆలయాలు ముస్తాబయి ఉన్నాయి. అల్వాల్ సర్కిల్ అల్వాల్, మచ్చ బొల్లారం, వెంకటాపురం డివిజన్‌లో ఈ నెల 28, 29 రెండు రోజులపాటు భక్తులు ఘనంగా నిర్వహించుకుంటారు. ఆలయ కమిటీ వారు ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పాటు డివిజన్లోని కార్పొరేటర్లకు ఆహ్వానం అందజేశారు. తెలంగాణ ప్రజలకు పెద్ద పండుగ అయిన బోనాల పండుగ ప్రతిష్టాత్మక తీసుకొని ఘనంగా నిర్వహిస్తారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ప్రజలు సహకరించాలని ఆలయ కమిటీ వారు కోరారు.



## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు సహకరించాలి

### నార్కోటిక్ డిఎస్పీ సుబ్బిరాం రెడ్డి

**అల్వాల్, జూలై 27 (నినాదం న్యూస్)**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని నార్కోటిక్ డిఎస్పీ సుబ్బిరాం రెడ్డి అన్నారు. శనివారం నాడు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ యువత మేలుకో అనే నినాదంతో గ్రేటర్ హైదరాబాద్ శివారు అల్వాల్ లోని పల్లవి మోడల్ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మేలుకో కార్యక్రమం నిర్వాహకులు, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ సందీప్ శాండిల్యా సూచనలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నార్కోటిక్ డిఎస్పీ సుబ్బిరాం రెడ్డి తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తుతాయనే విషయాల్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకంపై సమాచారాన్ని సంబంధిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నార్కోటిక్ బ్యూరో కార్యాలయానికి చేరవేసే విధంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం, పరిజ్ఞానం కల్పించడం కోసం యువత మేలుకో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్‌కు అలవాటైన వారిని



గుర్తించి వారిని రిహాబిటేషన్ సెంటర్లకు పంపించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. తధార ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మన సమాజంలో పరివర్తన తీసుకురావడం ద్వారా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యువత మేలుకో నిర్వాహకులు పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, నార్కోటిక్ సిఐ గోపి, పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీర్ నాగి స్థానిక అల్వాల్ పోలీస్‌లు మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### కలెక్టర్ ప్రమేల సత్పతి

**చొప్పదండి జులై 27 (నినాదం న్యూస్)**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి అన్నారు. నవభారతి మండల సమాఖ్య ఐకెపి చొప్పదండి కార్యాలయంలో శనివారం మండల సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి హాజరు అయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల్లో పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, ఎంటర్ప్రైజెస్, పుట్టగొడుగుల పెంపకం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, అదనపు అధికారి సునీత, మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, జిల్లా స్థాయి డీపీయం, ఐకెపి ఎపిఎం నర్మద, మండల స్థాయి సిబ్బంది, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలు హాజరు అయ్యారు.



# వరి నాట్లకు కూలీల కొరత

(మొదటిపేజీ తరువాయి..)

మండల చాలామంది రైతులు వలస కూలీలపై ఆధారపడుతున్నారు. దాదాపు 20 నుంచి 30 కిలోమీటర్ల నుంచి రవాణా చార్జీలు కూలీల రప్పించుకొని వరి నాట్లను వేయించుకుంటున్నారు. కొంతమంది కూలీలు 10 నుంచి 12 మంది గ్రూపుగా ఏర్పడి ఎకరాకి రూ.4000 నుంచి రూ.5000 చొప్పున గుండు గుత్తగా మాట్లాడుకుని నాట్లు వేస్తున్నారు. స్థానికంగా ఉన్న కూలీలకు అధికంగా డిమాండ్ ఉండడంతో ఇతర ప్రాంతాల కూలీలతో నాట్లను వేయిస్తున్నారు.

**పనుల్లో జాప్యం.. ఖర్చు అధికం**

**- తురక గురవయ్య, కౌలు రైతు, మునగాల.**



నేను వృత్తిరీత్యా హమాలి. ప్రస్తుతం రైస్ మిల్లులో పని లేకపోవడంతో... కొంత పొలంని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. నాటు కూలీలకు అడ్వాన్సుగా డబ్బులు చెల్లించినా నాట్లు పూర్తి చేయడానికి అనుకున్న దాని కంటే ఎక్కువ సమయం పట్టింది. కూలీల కొరత ఉండటంతో పక్కనే చిలుకూరు మండలం చెన్నారి గూడెం గ్రామ కూలీలతో ఎకరానికి 4000 చెల్లించి నాట్లు వేయించుకున్నాను. గతంతో పోలిస్తే ప్రస్తుతం సాగు ఖర్చు అధికమయ్యింది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి ఎక్కువ కావడంతో సాగర్ నీటి విడుదలపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం కేవలం బోర్లు,బావులు నీటి సౌకర్యం ఉన్న భూముల్లో మాత్రమే నాట్లు వేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రస్తుతం సాగు ఖర్చు అధికమవుతున్న నేపథ్యంలో పరిస్థితులను గమనించి ప్రభుత్వం గుర్తించి, వరి ధాన్యానికి కనీస మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నా.

## మునగాల నూతన ఎస్ఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**మునగాల,జులై 27 (నినాదం న్యూస్):**
మునగాల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బి. ప్రవీణ్ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన అంజిరెడ్డి గత కొంతకాలంగా లీవ్‌లో ఉండడంతో ప్రవీణ్ కుమార్ మోతే పోలీస్ స్టేషన్ నుంచి మునగాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో లా అండ్ ఆర్డర్ కోసం ప్రజలందరూ సహకరించాలని, ప్రజల క్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తామని శాంతియుత వాతావరణం నెలకొల్పుటలో ప్రజలు పోలీసులు సమన్వ యంతో వెళ్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తూ అలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం పోలీసు సిబ్బంది, మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నూతన ఎస్.ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మునగాల,జులై 27 (నినాదం న్యూస్):**
మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన జిల్లెపల్లి కిరణ్ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడటం జరిగింది. ఇతనికి సీఎం సహాయనిధిగా 16500 చెక్కును కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెపల్లి వెంకటేశ్వర్లు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లెపల్లి శ్రీనివాస్,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లపల్లి శ్రీనివాస్,మాతంగి వెంకన్న, జిల్లేపల్లి బాలకృష్ణ, మాతంగి విజయ్,మాతంగి అంజి, కోట వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి వినయ్ కోట ప్రవీణ్,జి. వెంకటేష్,ఆలేటి గురు ప్రసాద్,కోట పాపయ్య, కోట వెంకన్న, జిల్లెపల్లి.శ్రీను, మాతంగి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



### డివిఆర్ విద్యాసంస్థల్లో

# ఘనంగా బోనాల వేడుకలు

**పోతరాజులు శివసత్తుల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు**



**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం న్యూస్)**
సుభాష్ నగర్ డివిజన్లోని టివిఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్‌లోని సత్యవాణి విద్యానికేతన్, అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం బోనాల వేడుకలను పివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ అరుణకుమారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ వేసవి కాలం తర్వాత వచ్చే వర్షాకాలంలో ప్రభలే అంటువ్యాధులు, క్రిమి కీటకాలకు అనువైన కాలం,దీంతో కలరా, టైఫాయిడ్ డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలకుండా అమ్మవారి దేవత మూర్తులను కొలిచి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే పండగే బోనాల వేడుకలని ఆమె వివరించారు. అందుకుగాను గ్రామ దేవతలను అమ్మవార్లను పూజించి కుటుంబం క్షేమాన్ని కోరుతూ "పిల్లా జల్లలను చల్లంగా చూడు తల్లి" అంటూ నామస్మరణ చేస్తూ బోనం ఎత్తి పూజిస్తారు. ఇలాంటి సంస్కృతిని విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించాలని లక్ష్యంతో టివిఆర్ విద్యాసంస్థల్లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు బోనాలతో, పోతురాజుల వేషధారణలో వచ్చి చూపర్లను ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసే నృత్యాలతో అమ్మవారికి పూనకం వచ్చినట్లుగా శోభాయ మయంగా పండుగ వేడుకలు జరిపినట్లు కరెస్పాండెంట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు అధ్యాపక బృందం విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. టి వి ఆర్ విద్యాసంస్థల్లో నిర్వహించిన బోనాల వేడుకలు సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సూర రవి చంద్రారెడ్డి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సెరినిటీలో బోనాల వేడుకలు









**మల్కాజిగిరి, జులై 27(నినాదం న్యూస్)**
బోనాలు తెలంగాణ రాష్ట్రం గొప్ప సాంస్కృతికి వారసత్వం, మహంకాళీ మాత భక్తికి నిదర్శనంగా నిలుస్తాయని సెరినిటి విద్యాసంస్థల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. బోనాలు సందర్భంగా నాగారం లోని సెరినిటి పాఠశాల లో శనివారం విద్యార్థులు అత్యంత వైభవంగా, కోలాహలంగా పండుగను నిర్వహించారు. అమ్మవార్లగా, పోతురాజులుగా, శివసత్తులుగా, పులి వేష దారులుగా, వివిధ రూపాల్లో కనువిందు చేశారు. అనంతరం పాఠశాల కార్యదర్శి నోముల వసంతమాట్లాడుతూ హిందువులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పండుగ జరుపుకుంటారనీ, ప్రజలు మధ్య ఐక్యత, సంఘీభావ బంధాన్ని బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు నిర్వహించిన బోనాలు నృత్య ప్రదర్శనలు ఆహూతులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### శిక్షా సప్తాహ్‌లో

# విద్యార్థుల నైపుణ్యాలకు అభినందనీయం

**గరిడేపల్లి జూలై 27(నినాదం)**
శిక్షా సప్తాహ్‌లో విద్యార్థుల నైపుణ్యాలకు అభినందనీయం. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం - 2020 ప్రవేశపెట్టి 4వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 22 నుండి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నైపుణ్య ప్రదర్శనలను తిలకించి అభినందించారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రవేశపెట్టిన తర్వాత పరివర్తనాత్మక సంస్కరణలపై, విద్యాభివృద్ధి చేయడంలో నిబద్ధత వెలికితీయడమే శిక్షా సప్తాహ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ శిక్షా సప్తా ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్థానికులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ (ZPHS) స్కూల్ ప్రధానోపాధ్యాయులు శత్రు నాయక్, ఎంపీడీవో శ్యాంసుందర్ రెడ్డి ఎపీఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శి సురేష్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### బాబోయ్..

# భౌ.. భౌ..

(మొదటిపేజీ తరువాయి..)

పటాన్చెరు మండలం ఇస్నాపూర్లో విశాల్ అనే ఆరు సంవ త్సరాల బాలునిపై వీధి కుక్కలు దాడిచేసి చంపేసిన ఘటన సంచలనం సృష్టించింది. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఏదో చోట నిత్యం జరుగుతూనే ఉన్నాయి. 2024లో ఇప్పటివరకు 15 మంది చనిపోగా, ఇందులో చిన్నారులు అధికంగా ఉన్నారు ఇదిలా ఉంటే కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందకు పరిష్కార మార్గాలను అన్వేషించాలి అని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వెంటనే పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది. జవహర్ నగర్ లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో రాష్ట్రంలో ఇకనైనా కుక్కల నియంత్రణకు ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో చూడాలి మరి.

# నేర నియంత్రణలో డయల్100 సిబ్బంది పాత్ర ముఖ్యం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్ర తినిధి**
**జులై 27(నినాదం న్యూస్ )**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి, డివి శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు, జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో డయల్ 100 పైన సమావేశం నిర్వహించారు. డయల్ 100 పైనఈరోజు జరిగిన సమావేశంలో జిల్లాలోని ఇన్స్పెక్టర్లు,పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, డయల్ -100 గురించి వివరిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ కి డయల్ 100, 112 ద్వారా వచ్చిన కాల్స్ కి బ్లూ కోల్ట్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి, ఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం తీవ్రతను వీలైనంతవరకు తగ్గించవచ్చు అని అన్నారు.

డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్ కి సత్వరమే స్పందించి, చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని, ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ -100 కి ఫోన్ చేస్తారనితెలిపారు.దీని ద్వారా పోలీసులపై ప్రజలలో నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు. బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీ ఇ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే, వెంటనే 1930 కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ పోర్టల్ నందు గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

అనంతరం దర్పన్ యాప్ గురించి కూడా వివరించి, తప్పిపోయిన పిల్లలు, ఆన్ నోన్ డెడ్ బాడీస్ అందులో అప్ లోడ్ చేయాలనీ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు తెలుసుకున్న కౌన్సిలర్

**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం13వ వార్డులోని గంగార నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలను వార్డు కౌన్సిలర్,టిపిసిసి స్టేట్ ఒబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ శనివారం సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల సిబ్బందితో మాట్లాడుతు పిల్లలకు మంచి పౌష్టికాహారము నాణ్యమైన భోజనం అందజేయాలని సూచించారు.పాఠశాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గంగారం నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వజ్రమ్మ పార్థివదేహాన్నికి నివాళులర్పించిన మేయర్ దంపతులు

**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం న్యూస్)**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ మాజీ సర్పంచ్, ప్రగతి సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ డి.దయాకర్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ స్వర్గస్తులు కావడంతో మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డి దయాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి వజ్రమ్మ పార్థీవ దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. దయాకర్ రెడ్డి ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రగతి నగర్ వాస్తవ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ బందోబస్తును పర్యవేక్షించిన పోలీసు అధికారులు

**మల్కాజిగిరి, జులై 27(నినాదం న్యూస్)**

మల్కాజిగిరి పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్‌పైన ఉన్న కట్ట మైసమ్మ గుడి బందోబస్తుని కుషాయిగూడ ఏసీపీ మహేష్, నేరెడ్ మెట్ సీఐ సందీప్, మల్కాజిగిరి అదనపు సీఐ ట్రాఫిక్ మల్లేష్ , ఎస్ ఐ రమేష్ లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి మహేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఆదివారం కృపా కాంప్లెక్స్ లో జరిగే ఫలహార బండి ఊరేగింపుకి పోలీస్ అధికారులను ఆహ్వానించిన ఉదారి సత్యనారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో మండల రాధాకృష్ణ యాదవ్, ఉదారి సత్యనారాయణ యాదవ్, పూలపల్లి లక్ష్మణ్, బాలచందర్ గౌడ్, చిన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు. **వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్ పెట్టకపోవడం బాధాకరం**



# ప్రభుత్వ కార్యాలయలలో అవస్థలు



**మంచిర్యాల టౌన్ జులై 27 (నినాదం న్యూస్ )**



మంచిర్యాల పట్టణము ఐ బీ చౌరస్తాలో గల ఆర్డీవో కార్యాలయంలో ప్రజలు నిత్యం వందల సంఖ్యలో వారి సమస్యల పరిష్కారం నిమిత్తమై అధికారులను కలవడానికి వస్తుంటారు.ప్రజలు అధికారులను కలవడానికి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంటుంది. వారికి కూర్చోడానికి కుర్చీలు సైతం సక్రమ సంఖ్యలు ఏర్పాటు చేయడకపోవడం బాధాకరం. ప్రజల దాహార్తి తీర్చడానికి కార్యాలయంలో మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన మట్టి కుండలో మురికి మకిలితో ఉండడం వలన ప్రజలు మంచినీరు తాగలేక అవస్థ పడుతున్నారు. వారి మౌలిక సౌకర్యాలు నిమిత్తం ఏర్పరచవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లు సైతం కార్యాలయంలో లేకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా కార్యాలయం ఉన్నత అధికారులు ప్రజల అవస్థలు తీర్చడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ప్రభుత్వంపై బురద జల్లడమే బిఆర్ఎస్ లక్ష్యం

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పర్యటనపై సమ్మిరెడ్డి ధ్వజం**

**జమ్మికుంట, జులై 27 (నినాదం న్యూస్)**



పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అబద్ధాలు, అసత్యాలు, అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టిన బిఆర్ఎస్ నేతలు ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నట్టు భ్రమిస్తున్నారని, అవే అబద్దాలతో ప్రజల దృష్టిని మళ్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బుర దల్లేందుకు కంకణం కట్టుకున్నారని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బిఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల పరిశీలన కోసం చేపట్టిన పర్యటనపై తీవ్రంగా ధ్వజమెత్తారు. లోయర్ మానేరు సందర్శనలో భాగంగా డ్యామ్‌లో నీటి నిలువలేదని, మేడిగడ్డకు పోయి నీరు వృధా పోతుందని సత్యదూరపు ఆరోపణల తో నోటికొచ్చినట్టు మాట్లాడడం వారి అజ్ఞానానికి, అహంకారం పూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 45 శాతం మేర వర్షపాతం నమోదయిందని, మరి ఈ పాటి వర్షాలకి నీరు ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ నీటితో నిండి నీరు బయటకు పోవడానికి కారణం ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో దిగువ ప్రాంతానికి నీరు ఉధృతంగా ప్రవహిస్తు ందన్న విషయం గ్రహించాలన్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే మేడిగడ్డ డ్యామ్ కుంగిపోయిందని, నీటి నిల్వకు ఇది ఎంత మాత్రం యోగ్యంగా లేదని డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. మీ నిర్వాకం వల్ల ఏటా వేలకోట్ల వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి పర్యటనలు చేసి అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజల్లో మీరు చులకనవ్వడం ఖాయమన్నారు. మీ హయాంలో జరిగిన విధ్వంసం, అవినీతి అక్రమాల వల్లే ప్రాజెక్టుల పరిస్థితి ఈ విధంగా తయారైందని దుయ్యబట్టారు. ఆత్మ పరిశీలన చేసుకోవడం మాని అభూత కల్పనలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే అభాసు పాలు కావడం తధ్యమన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి, ఎందుకు పనికి రాకుండా నిర్మించి దాని నిర్వహణకు వేలకోట్ల భారాన్ని మోపిన మీరే మొసలి కన్నీరు కారిస్తే దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. మీ తప్పిదాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కదిద్దే ప్రయత్నం చేస్తూనే ప్రజా పాలన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతు ప్రయోజనాల కోసం సుమారు 32 వేల కోట్ల వెక్కించి రైతు రుణమాఫీ శ్రీకారం చుట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయలేే తప్ప మీ హయాంలో జరిగిన తప్పిదాలను, దుర్మార్గపు విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తే ప్రజలు క్షమించబోరన్నారు. కాంగ్రెస్‌ను చులకన చేయాలని కుయుక్తులు, కుట్రలు, పన్నడం ఆపి ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్ పెట్టకపోవడం బాధాకరం

**వికలాంగుల హక్కుల పోరాట సమితి**
**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్**

**మల్కాజిగిరి, జులై 27(నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్ పెట్టకపోవడం బాధకారమని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ ల ఊసు లేదు, పెంచిన పెన్షన్లు ఎప్పటి నుండి ఇస్తారో అసెంబ్లీ లో ప్రస్తావన లేదన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కనీసం రూ.50 వేల కోట్లు విడుదల చేస్తారేమో అనుకున్నాం కేవలం 2.756 వేల కోట్లు రాష్ట్రం మిథానికిందరిపోతయా ప్రభుత్వం చెప్పాలి. కావున తక్షణమే వికలాంగుల సంక్షేమం 50 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉద్యోగాలు ఇవ్వరు లయన్స్ ఇవ్వరు పెన్షన్లు సక్రమంగా ఇవ్వరు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి తూట్లు పొడిచిందని పేర్కొన్నారు.

## చెడు అలవాట్లకు బానిసలుగా మారొద్దు

- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్)**

యువత చెడు అలవాట్లకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, కొత్తచట్టాలు,యాంటీ ర్యాగింగ్‌లపై బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళశాలలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపిఏ భాస్కర్ నేతృత్వంలో శనివారం విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు గంజాయి ఇతర మాదక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, గంజాయి మాదక ద్రవ్యాలకు,సిగరెట్,గుట్కా,ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులై తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మినా,తాగినట్లు కనిపించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఎన్ దేవయ్య,ప్రిన్సిపాల్ రవిందర్,విద్యార్థిని,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో

## మెగా రక్తదాన శిబిరం



**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్)**

ఆపద సమయంలో రక్తం ఇచ్చి ఆదుకున్న రక్తదాతలు మర్చిపోలేని ప్రాణదాతలని బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ అన్నారు.జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తాపీ సంఘం భవన్‌లో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆర్డీఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతు రక్తదానం చేస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారవుతారని అన్నారు.అత్యవసర సమయాల్లో ప్రతీ ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.సరైన సమయాల్లో రక్తం అందక తలసేమియా వ్యాధిగ్రస్తులు,డయాలసిస్ వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని,రక్తదానం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చుని,ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు 3నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. అనంతరం రక్తదానం చేసిన పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సుమారు165 యూనిట్ ల పైగా రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు రక్తదానం ప్రాణ దానమని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతలకు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సిబ్బంది,జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెల్లి రాజలింగు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,కోశాధికారి సత్యపాల్ రెడ్డి,సభ్యులు అభినవ సంతోష్,కాసర్ల శ్రీనివాస్,కాసర్ల రంజిత్,రెడ్ క్రాస్ సిబ్బంది జనహిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

- ఎస్సై ఉమాసాగర్

**వెల్గటూర్,జూలై27(నినాదం న్యూస్):**



ట్రాక్టర్ డ్రైవర్లు కేజ్ వీల్స్ తో రోడ్ల పైకి వస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ ఉమా సాగర్ ఉమ్మడి మండలంలో ట్రాక్టర్ యజమానులను,డ్రైవర్లను హెచ్చరించారు.ట్రాక్టర్ లను కేజీ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడపడం వలన రోడ్లపై గుంతలు ఏర్పడి,రోడ్లు ధ్వంసమయి ప్రజాధనం వృధా అవుతుందన్నారు.ఈ విషయంలో ఉమ్మడి మండలంలోని ట్రాక్టర్ డ్రైవర్లు,యజమానులు సహకరించాలని,లేని పక్షంలో మోటారు వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరమైతే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ఎస్సై ఉమాసాగర్ పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.కేజ్ వీల్స్ కి పట్టీలు అమర్చుకొని రోడ్లపై వెళ్లాలని సూచించారు.

# వైద్యుడు లేక ఆయుర్వేద కార్యాలయానికి తాళం

- గతంలో ఉన్న వైద్యాధికారి బదిలీ
- గత 2 సంవత్సరాలుగా కార్యాలయానికి తాళం
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

**కోదాడ,జూలై 28 (నినాదం న్యూస్):**

ఆయుర్వేదం ఒక ప్రాచీన వైద్యవిధానం ఇతర వైద్య విధానాలలాగ కాకుండా ఆయుర్వేదం వ్యాధుల చికిత్స కంటే ఆరోగ్యకరమైన జీవనంపై మరింతగా దృష్టిని పెడుతుంది. ఇప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆయుర్వేద మందులు వాడుతూ తమ రోగాలను నయం చేసుకుంటున్నారు. ఈ సదుద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ ఆరోగ్య కేంద్రాలను స్థాపించింది. ప్రతి కార్యాలయంలో ఒక వైద్య అధికారిని సిబ్బందిని నియమించి ప్రజలకు సేవలు అందిస్తుంది. కానీ కొన్ని చోట్ల వైద్యులు లేక సిబ్బంది లేక




కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కేంద్రంలో ఉన్న ఆయుర్వేద కార్యాలయంలో వైద్య అధికారి సిబ్బంది లేక కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది. ప్రజలు నిత్యం తమ బాధలను చెప్పుకొని మందులు తీసుకొని వెళ్లాలని వచ్చేవారు నిరాశగా ఎదురు తిరగాల్సిన పరిస్థితి. 317 జీవో ప్రకారం గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన వైద్యాధికారి రాకేష్ బదిలీపై భద్రాచలం వెళ్లారు.

అప్పటినుండి నేటి వరకు సుమారు రెండు సంవత్సరాలుగా కార్యాలయం తెరవలేదు. ఇది తెలియని గ్రామీణ ప్రాంత ప్రజలు రోజూ వస్తూ ఉంటూ నిరీక్షించి సాయంత్రం ఇళ్లకు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. ప్రతి నెల అనంతగిరి మండల వ్యాప్తంగా ఆయుర్వేదిక్ మందులు వాడే సంఖ్య సుమారు 400 మంది ఉండడంతో, వారు నిత్యం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం తెరిపించి వైద్య అధికారిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాల అనేక సంవత్సరాలుగా వెనుకబడే ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడారు. మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కరించాలని,భవన నిర్మాణానికి10ఎకరాల స్థలం కేటాయించాలని గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నామని,చదువులో విద్యార్థులు జిల్లాలో ముందంజలో ఉన్నా కూడా సొంత భవనం నోచుకోలేని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. పాఠశాలలో మొత్తం 566మంది విద్యార్థిని



లు ఉండగా కేవలం వారికి ఒక బోర్ వేల్ సరిపోవడం లేదని,వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు చేపట్టాలని,పాఠశాలకు వచ్చే దారిలో ఒక ఇంటి అతను సిసి రోడ్డుపై బాత్రూం నీళ్లు వదులుతున్నాడని ఆ నీటిపై నుండి తల్లిదండ్రులు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. 2017లో అద్దె భవనంలో మొదలైన ఈ పాఠశాలకు ఎన్నిసార్లు సొంత స్థలం కొరకు వినతి పత్రాలు అందజేసినా అవి చెత్త బుట్టలకే పరిమితం అయ్యాయని అన్నారు.ఇంతమంది విద్యార్థులకు సరిపడా ఏదైనా తాత్కాలిక భవనం ఉంటే వెంటనే మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆర్టీసీ అధికారులు



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రీజియన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమములో భాగంగా రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం వన మహోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరుగుచున్నది. అందులో భాగంగా కరీంనగర్ 2 డిపోలో రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మెకానికల్ కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆపరేషన్స్ ఎస్. భూపతి రెడ్డి, డిపో మేనేజర్, కరీంనగర్ 2 వి మల్లయ్య డిపోలో మొక్కలు నాటారు. డిపో సూపర్వైజర్లు తిరుపతి, విజయలక్ష్మి, వీరయ్య, నరహరి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ డిపో సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగి ఈచ్ వన్ ప్లాంట్ వన్ పద్దతిలో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.

## మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జమ్మికుంట, జూలై 27 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన హరిత హారం లో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మొక్కలు పంపిణీ చేశారు. రాబోయే తరానికి స్వచ్ఛమైన గాలి అందించాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని వారు తెలిపారు. అనంతరం వార్డు ప్రజలకు పూల మొక్కలు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ ఆర్పి సుజన నాయకులు ఉడత వెంకటేష్ ఆడెపు దేవరాజ్ రామచంద్రం వెంకటేశ్వర్లు అలీ రజియా మైరు జాఫర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం




**జమ్మికుంట, జులై 27 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న హరితహారం లో భాగంగా ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శనివారం రోజున వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో సుమారు 200 మొక్కలను నాటారు. ఇందులో విద్యార్థులచే ఎకో క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎకో క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్ గా పదవ తరగతి విద్యార్థి డి ప్రవీణ్‌ఎన్నుకోవడం జరిగింది .ఎకో క్లబ్ మెంబర్లుగా ప్రవస్తి. అవినాష్ లక్ష్మి ప్రసన్న సుదీప్. మణిదీప్ .అంకిత, శ్రీరాం .రేవతి. సిరినిత .తాజ్ బాబా, సూర్యతేజ ఉషశ్రీ లను ఎన్నుకోవడం జరిగింది వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ కె. శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి బి వంశీకి మరియు ద్వితీయ బహుమతి వేదశ్రీలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులకు ఇక్కట్లు.

## జమ్మికుంట హుజరాబాద్ మధ్య నడుస్తున్న మినీ బస్సులను మార్చాలి.

**జమ్మికుంట, జూలై 27(నినాదం న్యూస్):** హుజురాబాద్ నుండి జమ్మికుంటకు ప్రతిరోజు నడుపుతున్న మినీ బస్సులు నిత్యం ఎక్కడపడితే అక్కడ ఫెయిల్ (రిపేరు కు) వస్తుండడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం మినీ బస్సులు హుజురాబాద్ డిపోకు రాగ ఐదు సంవత్సరాలకు పైగా ఇదే రూట్లో నడుస్తూ అత్యధిక ఆదాయాన్ని డిపోకు సమకూరుస్తు న్నాయి. మినీ బస్సుల కాలం చెల్లిపోయిన ప్పటికీ వాటినిస్క్రాప్ కి పంపాల్సి ఉండగా అధికారులు ఇక్కడే నడిపిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు అనుకున్న దానికంటే లక్షల కిలోమీటర్ల ఎక్కువ రీడింగ్ తిరిగినట్లు తెలుస్తుంది. ఒక్కో మినీ బస్సును నిత్యం 350 నుండి 400లకు పైగా కిలోమీటర్లు నడుపుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బస్సులు లేక ఉన్న బస్సులను రిపేర్ చేసి



వాటిని మళ్లీ మళ్లీ నడిపిస్తున్నారు. నిత్యం నడుస్తున్న మినీ బస్సుల్లో రోజుకు ఒక బస్సు ఎక్కడపడితే అక్కడ రోడ్డు మీదనే ఆగి పోతున్నాయి. దీంతో ప్రయాణికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. 30 మంది కెపాసిటీ ఉన్న మినీ బస్సు 50 నుండి 60 మంది ప్రయాణం చేస్తున్నారు. దీంతో మినీ బస్సులను కెపాసిటీ ప్రకారం నడిపే పరిస్థితి లేక ఎక్కడపడితే అక్కడ ఆగి పోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసిన ప్రయాణికులు రోడ్లమీద పడి కాపులు కాస్తున్నారు. హుజురాబాద్ డిపోకు గుండెకాయ లాంటి జమ్మికుంట బస్టాండ్ నుండి నిత్యం వేలాదిమంది ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. దీంతో హుజురాబాద్ డిపోకు జమ్మికుంట %-% హుజురాబాద్ రూట్ లో నడిచే బస్సుల ద్వారానే ఈ డిపోకు ఏక్కువ ఆదాయం వస్తుంది. ఇలానే బస్సులు నడిపితే జరగరాని ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల తర్వాత హుజురాబాద్ డిపోకు మేనేజర్ గా రవీంద్రనాథ్ వచ్చి వీధిలో చేరినది విధితమే. ఇప్పటికైనా మినీ బస్సులు మీద దృష్టి పెట్టి కొత్త బస్సులు తీసుకు వచ్చి ప్రజలకు ప్రమాద రహిత రవాణా సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మీజైల్ మన్ కలాం వర్ధంతి



**మిర్యాలగూడ , జూలై 27(నినాదం న్యూస్):** మిజైల్ మ్యాన్ భరతమాతముద్దుబిడ్డ, అతినిరాడంబరుడు, సేవాతత్పరుడు, శాంతికాముకుడు, నిజాయితీపరుడు, మానవతావాది, భారత క్షిపణిశస్త్ర పితామహుడు, భారత పదకొండవ రాష్ట్రపతిగా తమవిశిష్టసేవలందించి , పిల్లలచే చాచాకలాంగా పేరుగాంచి పెద్దపెద్దకలలు కనండి వాటిసాకార మునకై నిరంతరం శ్రమించండని యువతకు ఉద్బోధించిన భారతరత్న, డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం9 వ వర్ధంతి సందర్భంగా శనివారం జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో మహానీయుడికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ నాయకులు ఎస్కే.రూహిద్, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## మిర్యాలగూడ ఎంపిఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్



మిర్యాలగూడ , జూలై 27(నినాదం న్యూస్ )- మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా మాతంగి రమేష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీఓగా ఉన్న టీవీరారెడ్డి ఉద్యోగ విరమణ అనంతరం పోస్టు ఖాళీగా ఉంది. వికారాబాద్ మండల పంచాయతీ అధికారిగా టీజిపిఎస్సి ద్వారా 2019 నియమితులైన రమేష్ రెండున్నరేళ్ల వరకు పనిచేసి బదిలీ పై మిర్యాలగూడకు వచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మండల పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా నిదమనూరు నుండి బదిలీపై వచ్చిన వరలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.



## ఘనంగా భూపాల్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్ జులై 27(నినాదం న్యూస్):** కిసాన్ మోర్చ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, చౌటుప్పల్ సీనియర్ బిజెపి నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు వాకింగ్ వారియర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల భూపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సాని సతీష్ కుమార్, కలకుంట్ల శివ, సప్పిడి శ్రీమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మల్యాల, జులై 27 ( నినాదం న్యూస్)** మొహరం సందర్భంగా పెద్దపులి వేషం వేసి గుండెపోటుతో మృతి చెందిన మల్యాల మండల కేంద్రానికి చెందిన బెక్కం లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రముఖ సామాజిక సేవకులు గుండేటి సంతోష్ ,రవితేజలు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారి వెంట బండారి చందు ,ఆడువాల శ్రావణ్ ,గాండ్ల రఘు ,శీలం మనోహర్ , శంషుద్దీన్, షారుక్, మోర శివ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో చాటుకున్న జర్నలిస్టు





తుంగతుర్తి,జూలై 27(నినాదం న్యూస్):గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలై పత్తి చేనులో పడి ఉన్న మూగజీవం నక్కను శనివారం ఉదయం గుర్తించిన స్థానిక రిపోర్టర్ వంగూరి అంజి మానవత్వంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి ఫారెస్ట్ అధికారులు వచ్చేంతవరకు దానిని కాపాడి ఫారెస్ట్ నాగారం సర్కిల్ ఎస్సై వెంకట్,బీట్ ఆఫీసర్ మురళి,వాచ్ వెంకన్నకు నక్కను అప్పజెప్పారు. అనంతరం మూగజీవాన్ని సూర్యాపేటకు తరలించి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు.వారి వెంట పోలీస్ కానిస్టేబుల్స్ వీరన్న,ఎల్లయ్య,శేఖర్,స్థానికులు తదితరులు ఉన్నారు.

# పట్టణంలో జ్వర సర్వే

**మిర్యాలగూడ, జూలై 27(నినాదం న్యూస్** )మిర్యాలగూడ పట్టణంలో ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలని వైద్యారోగ్యశాఖ, మునిసిపల్ అధికారుల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే బృందం సభ్యులు మెప్మా ఆర్పీలు, ఏఏన్ఎంలు, ఆషావర్కర్స్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వర్షా కాలం విషజ్వరాలు, అంటు వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. అదేవిధంగా డెంగ్యూ జ్వరాలు సోకే ప్రమాదం ఉందన్న విషయాన్ని ఉందని వివరిస్తున్నారు.



మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఇంటింటి సర్వేలో ఎఎన్ఏం, ఆశా వర్కర్స్ సమన్వయంతో చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో 28,3000 ఇల్లుండగా ప్రతి రోజూ 50 ఇళ్ల చొప్పున 14 బృందాలు సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే సమర్ధవంతంగా జరిగేలా మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఆయా వార్డుల్లో పర్యవేక్షించారు. నాలుగో ఐదో వార్డులలో జ్వరం సర్వేను కౌన్సిలర్ నాలుగో వార్డ్ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్ల నాగమ్మ ఎంకన్న ఐదో వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి పరిశీలించారు. ఆశా వర్కర్లు నవ్య స్రవంతి అంగన్వాడి టీచర్ పార్వతి ఆర్ పి ఝాన్సీ నరసమ్మ వార్డులలో జ్వరం సర్వే నిర్వహించారు.

# వీధి కుక్కలకు రోగ నిరోధక టీకాలు..

**మిర్యాలగూడ, జూలై 27(నినాదం న్యూస్ )**- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మునిసిపాలిటీ పరిధిలోని కుక్కలను పట్టుకుని స్టేరిలైజ్, రాబీస్ రోగ నిరోధక టీకాలు ఇచ్చే పనులు చేపట్టనున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ శనివారం విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది జరిపిన సర్వేలో 2,351 పెంపుడు, వీధికుక్కలున్నట్టు గుర్తించారని ఆయన తెలిపారు. వాటిని త్వరలో పట్టుకుని నల్లగొండ ఎనిమల్ కేర్ సెంటర్ లో స్టేరిలైజేషన్ చేయించి, ఏంటి రాబీస్ ఇంజెక్షన్ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. తిరిగి వాటిని మిర్యాలగూడకు తీసుకు వచ్చి పెంపుడు కుక్కలను యజమానులకు అప్పగిస్తామని, అదేవిధంగా వీధికుక్కలను వీధుల్లో వదులుతామని ఆయన తెలిపారు. వీధి కుక్కలు కరవవని, మొరుగుతా యని, కరచినా ప్రమాదముండదని ఆయన తెలిపారు.

